

గుంతలు పడి దెబ్బతిన్న కండ్రిక రోడ్డు



దోకిపర్రులో బురదమయమైన రోడ్డులో నడిచేందుకు ఇబ్బంది పడుతున్న విద్యార్థులు



తటాకాన్ని తలపిస్తున్న దోకిపర్రు ప్రధాన రహదారి

'దారి' కాచిన కష్టాలు

వరద, భారీవర్షాలకు ఫిరంగిపురం, మేడికొండూరు మండలంలోని రోడ్లు అధ్వానంగా మారాయి. ఫలితంగా కష్టాలు దారి కాచాయి. ఫిరంగిపురం మండలంలోని కండ్రిక వెళ్లే రోడ్డు పూర్తిగా దెబ్బతింది. వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నుదురుపాడు అడ్డరోడ్డు వద్ద రెండు కిలోమీటర్ల పొడవునా గుంతలు పడింది. మేడికొండూరు మండలంలోని దోకిపర్రు రోడ్డు బురదమయమైంది. రాకపోకలకు ఇబ్బందిగా మారింది. అంగన్‌వాడీ కేంద్రం, మండల పరిషత్ ఉన్నత పాఠశాలకు వెళ్లే ప్రధాన రహదారి కావడంతో చిన్నపిల్లలు, విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. కొందరు చిన్నారులు జారిపోయి పడిపోయి గాయాల పాలయ్యారు. జలజీవన్ మిషన్ ద్వారా చేపట్టిన పైప్‌లైన్ పనులు అస్తవ్యస్తంగా సాగడం వల్ల వర్షాలకు ఈ రోడ్డుపై నీరు నిలిచి బురదమయమైందని గ్రామస్తులు చెబుతున్నారు.

– ఫిరంగిపురం/మేడికొండూరు

క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మంగళగిరి: పట్టణంలోని టిప్పర్ల బజార్, మార్కండేయ కాలనీ, రాజీవ్ గృహకల్ప, టిడ్కో గృహాలు, రైస్ మిల్, ఆల్ఫా హోటల్, రాయల్ కన్వెన్షన్, ఆటోనగర్, ఎన్ఆర్ఐ సుక అపార్ట్‌మెంట్స్ ఏరియాలలో మంగళవారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ డీఈఈ అక్కల సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ లైన్ల మరమ్మతుల దృష్ట్యా జరుగుతున్న అంతరాయాన్ని ప్రజలు గమనించాలని కోరారు.

దుగ్గిరాల ఇన్‌చార్జి ఎంపీపీగా షేక్ జబీన్



తాడేపల్లిరూరల్: దుగ్గిరాల ఎంపీపీ దానబోయిన సంతోషరూపవాణి ఇటీవల తన పదవికి రాజీనామా చేయడంతో ఆ స్థానంలో కొత్తగా సోమవారం చిలువూరు ఎంపీటీసీ సభ్యులు షేక్ జబీన్ దుగ్గిరాల ఇన్‌చార్జి ఎంపీపీగా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన షేక్ జబీన్‌ను ఎంపీడీవో శ్రీనివాసరావు, మంత్రి నారాలోకేష్‌తోపాటు పలువురు టీడీపీ నాయకులు అభినందనలు తెలిపారు.

కట్నం వేధింపులపై కేసు నమోదు

తెనాలిరూరల్: వరకట్నం కోసం వేధిస్తున్న భర్తపై కేసు నమోదైంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. పట్టణ చినరావూరుతోటకు చెందిన గాజుల అలేఖ్య తనను భర్త వెంకటనాగ చిరంజీవి కట్నం కోసం వేధింపులకు గురి చేస్తున్నాడని పోలీసులను ఆశ్రయించింది. వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సోమలరాజు ఫౌండేషన్ అవార్డుకు ఆళ్ల

14న బెంగళూరులో ప్రదానం



తెనాలి: బెంగళూరులో ఈనెల 14న జరగనున్న సోమలరాజు ఫౌండేషన్ 12వ వార్షికోత్సవంలో వివిధ రంగాల్లోని ప్రతిభావంతులకు ఇస్తున్న అవార్డుల్లో తెనాలికి చెందిన కవి, రచయిత, ఆర్టీసీ కండక్టర్ ఆళ్ల నాగేశ్వరరావు ఎంపికయ్యారు. ఆరోజు వేడుకల్లో ఆయన్ను 'భారత సేవారత్న' పురస్కారంతో సత్కరించనున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు శివరాజు సమాచారం పంపారు. వృత్తిపరంగా ఆర్టీసీలో కండక్టర్‌గా పనిచేస్తున్న నాగేశ్వరరావు, నాలుగు దశాబ్దాలుగా సాహితీ రచనలు చేస్తున్నారు. అవార్డుకు ఎంపికైన సందర్భంగా గుంటూరు రీజియన్ ఆర్టీసీ అధికారి ఎం.రవికాంత్, గుంటూరు–2 డిపో మేనేజర్ అబ్దుల్ సలాం, సీఐ కె.సాంబశివ, ఆర్టీసీ అధికారులు, కార్మికులు, ఆఫీస్ సిబ్బంది తెనాలి సాహిత్య రంగంలోనివారు అభినందించారు.

సర్వజ్ఞ సింధుకు సన్మానం



తెనాలి అర్బన్: విద్యలో రాణిస్తూ పలు అవార్డులను సొంతం చేసుకుంటున్న చినరావూరు వాసి దివి సర్వజ్ఞ సింధు రానున్న రోజుల్లో ఉన్నత స్థితికి చేరుకోవాలని పండిత దీవి రాంబాబు స్మారక ట్రస్ట్ సభ్యులు ఆకాంక్షించారు. తెనాలిలో ఆదివారం రాత్రి సింధును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీటెక్ బయోటెక్నాలజీలో 92 శాతం మార్కులతో బంగారు పతకం సాధించిందని చెప్పారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు నిర్వహించిన పీజీ సెట్‌లో 8,9 ర్యాంకులు సాధించినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎం.శ్రీనివాసమూర్తి, శ్రీనివాసకుమార్, టి.అనంతాచార్యులు, రామలింగేశ్వరరావు, రాధాకృష్ణమాచార్యులు, మాదవకుమార్, తదితరులు పాల్గొన్నారు.

కళ్లకు నల్లరిబ్బన్‌లు కట్టుకుని స్టాఫ్‌నర్సుల నిరసన

గుంటూరు మెడికల్: గుంటూరు జీజీహెచ్ కాంట్రాక్టు స్టాఫ్‌నర్సులు సోమవారం సూపరింటెండెంట్ కార్యాలయం వద్ద కళ్లకు నల్లరిబ్బన్ కట్టుకుని వినూత్నంగా నిరసన తెలిపారు. ప్రభుత్వం తమగోడు పట్టించుకోవడం లేదని, 15 ఏళ్లుగా రెగ్యులర్ స్టాఫ్‌నర్సుల పోస్టుల నోటిఫికేషన్ లేకపోవడంతో అవస్థలు పడుతున్నామంటూ బాధలు తెలిపేలా కళ్లకు గంతలు కట్టుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 4న విడుదల చేసిన జీఓ నంబరు 115ను వెనక్కు తీసుకోవాలని, కాంట్రాక్టు స్టాఫ్‌నర్సులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ప్లకార్డులు చేత బట్టుకుని నినాదాలు చేశారు. తమ డిమాండ్లు నెరవేరే వరకు నిరసన కార్యక్రమం కొనసాగుతోందని, త్వరలోనే అత్యవసర వైద్య సేవలు మినహా ఇతర వైద్య సేవలు బంద్ చేస్తామని ఆంధ్రప్రదేశ్ నర్సుల పోరాట కమిటీ నేతలు తెలిపారు.

గణనాథులకు విశేష పూజలు



వేమవరంలోని రామాలయం వద్ద గణపతికి పూజలు.



ఫిరంగిపురంలో గణనాథుని ఊరేగిస్తున్న ఏకలవ్య యువజన సంఘం

ఫిరంగిపురం: మంగళగిరి, తాడికొండ నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహాలకు మూడోరోజు సోమవారం భక్తులు విశేష పూజలు చేశారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన మండపాల వద్ద గజాననుడికి పండితులు అష్టోత్తర, సహస్రనామ పూజలు చేసి ప్రసాదాలు అందజేశారు. ఫిరంగిపురంలోని తూర్పుబజారు ఏకలవ్య యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి విశేష పూజలు చేశారు. సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో ఉంచి మేళతాళాలతో గ్రామంలో ఊరేగించి నిమజ్జనోత్సవానికి అమరావతి తరలించారు.

నష్టపోయిన రైతులకు రుణమాఫీ చేయాలి



తాడేపల్లిరూరల్ : పంటలు నష్టపోయిన రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య డిమాండ్ చేశారు. సోమవారం తాడేపల్లి రూరల్ పరిధిలోని వడ్డేశ్వరంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుంటూరు జిల్లా విస్తృత స్థాయి సమావేశానికి రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు అధ్యక్షత వహించారు. వి.కృష్ణయ్య ముఖ్య అతిథిగా మాట్లాడుతూ రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఇస్తామన్న రూ.20 వేల పెట్టుబడి సాయాన్ని అందించాలని, బీమా వర్తింపజేసి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులనూ ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాగంటి హరిబాబు, ఏపీ రైతు సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ కుమార్, గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు పాశం రామారావు, రైతు సంఘం జిల్లా నాయకులు మొలక శివసాంబిరెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి కొత్త వెంకట శివరావు, మోదుగుల శ్రీనివాసరెడ్డి, చింతల భాస్కరరావు, కొర్రపోలు ఈశ్వరరెడ్డి, బ్రహ్మేశ్వరరావు, కుమారి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ తైక్వాండో పోటీలకు వినూత్న ఎంపిక



ఎ.వినూత్న

తెనాలిఅర్బన్: ఖేలో ఇండియా ఉమెన్ తైక్వాండో జాతీయ స్థాయి పోటీలకు తెనాలి యూనిక్ తైక్వాండో అకాడమీ విద్యార్థిని ఎ.వినూత్న ఎంపికై నట్లు కోచ్ బట్టు నాగరాజు తెలిపారు. తమిళనాడులో ఈ నెల 11 నుంచి 14 వరకు జరగనున్న జాతీయ స్థాయి పోటీల్లో ఆమె పాల్గొంటున్నట్లు చెప్పారు. సోమవారం కోచ్ ఆవరణలో ఆమెను అభినందించారు. కార్యక్రమంలో అకాడమీ గౌరవాధ్యక్షుడు అందె బాలచంద్ర మౌళి, పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

మహానాడులో వరద బాధితులకు సాయం



వరద ప్రభావానికి దెబ్బతిన్న నివాసాలను సర్వే చేస్తున్న ఎఫ్ఏసీ తహసీల్దార్ సతీష్‌కుమార్



వరద బాధితులకు నిత్యావసర సరుకులు అందజేస్తున్న రెవెన్యూ, సచివాలయ సిబ్బంది

తాడేపల్లి రూరల్ : మహానాడులో వరద బాధితులకు సోమవారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఎఫ్ఏసీ తహసీల్దార్ సతీష్‌కుమార్ మాట్లాడుతూ మహానాడులో వరద ప్రభావానికి గురైన 3,400 మందిని గుర్తించామని వారందరికీ ప్రభుత్వం ఆధ్వర్యంలో 25 కిలోల బియ్యం, కిలో కందిపప్పు, కిలో పంచదార, కిలో ఉల్లిపాయలు, కిలో బంగాళదుంపలు అందజేశామని తెలిపారు. దెబ్బతిన్న నివాసాలనూ గుర్తించే కార్యక్రమం చేపట్టామని, త్వరలోనే ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించనున్నట్లు వెల్లడించారు.

సత్య ఎలక్ట్రానిక్స్ షోరూమ్ ప్రారంభం



తాడేపల్లిరూరల్: తాడేపల్లి గుంటూరు బైపాస్ రోడ్‌లో పీఆర్ హైట్స్‌లో సోమవారం సత్య ఏజన్సీస్ యాజమాన్యం సత్య ఎలక్ట్రానిక్స్ షోరూమ్‌ను ప్రారంభించింది. పీఆర్ హైట్స్ యజమానులైన తోలేటి పద్మరాజు ఆయన కుమారుడు తోలేటి డూండీ మోహన్ షోరూమ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్య ఏజన్సీస్ యాజమాన్య ప్రతినిధులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఇప్పటి వరకు 31 షోరూమ్‌లు ఉన్నాయని, ఇప్పుడు తాడేపల్లిలో 32వ షోరూమ్‌ను ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. మార్కెట్‌లో ఎక్కడా లేని విధంగా సున్నా డౌన్‌పేమెంట్‌తో ఎలక్ట్రానిక్ వస్తువులు లభిస్తున్నాయని, ప్రతి కొనుగోలుపై ఆకర్షణీయమైన బహుమతులు అందజేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సత్య ఏజన్సీ మేనేజింగ్ డైరెక్టర్ జాన్సన్, ఏపీ హెడ్ సింధెల్, పీఆర్ హైట్స్ కమర్షియల్ కాంప్లెక్స్ డెవలపర్స్ ప్రతినిధులు కొండా ప్రతాప్ రెడ్డి, తెన్నేటి మహేష్‌రెడ్డి పాల్గొన్నారు.

చిన్నారులు, మహిళలకు పౌష్టికాహారం తప్పనిసరి



పౌష్టికాహార ప్రతిజ్ఞ చేయిస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది, ఉపాధ్యాయులు

రాయపూడి(తాడికొండ): ఆరోగ్యవంత సమాజాన్ని నిర్మించుకునేందుకు పౌష్టికాహారం తీసుకోవడం తప్పనిసరని ఐసీడీఎస్ సెక్టార్ సూపర్‌వైజర్ కె.సీతారావమ్మ చెప్పారు. తుళ్ళూరు మండలం రాయపూడి మండల పరిషత్ పాఠశాలలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన పోషణ మహా కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన ఆహారం, ఇతర జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ప్రసాద్, ఉర్దూ స్కూల్ హెచ్‌ఎం ఖాసిం, ఉపాధ్యాయులు సుజాత, గర్భిణులు, బాలింతలు, తల్లులు, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఐవీపై అవగాహన



తాడేపల్లిరూరల్: కాజ యూపీహెచ్‌సీలో సోమవారం 'మీకు తెలుసా' అంటూ హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మొబీన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ నియంత్రణ విభాగాల సహకారంతో మారుతీ మహిళా సొసైటీ పీయూ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి సురక్ష మాతృ ఆవాస యోజన కార్యక్రమంలో మీకు తెలుసా కార్యక్రమం ద్వారా హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహన కల్పిస్తున్నట్టు చెప్పారు. హెచ్ఐవీ వ్యాప్తి, నియంత్రణ తదితర అంశాలపై వివరించారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు, హాస్పిటల్ సిబ్బంది, మారుతీ మహిళా సొసైటీ పీయూ ప్రాజెక్ట్ మేనేజర్ జె.గంగాభవాని, ఏఎన్‌ఎం ప్రత్యూష, ఆర్ డబ్ల్యూలు నాగరాజు, శారాకుమారి, అంజలి, చిరంజీవి, సాయిసుధ, పీఈలు సుబ్బారెడ్డి, అరుణకుమారి, అమ్మాజి, ఈశ్వర్ పాల్గొన్నారు.

నేడు డాక్టర్ నాయుడమ్మ అవార్డు ప్రదానోత్సవం



తెనాలి: ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్త డాక్టర్ యలవర్తి నాయుడమ్మ స్మారక అవార్డు ప్రదానోత్సవం ఆయన జయంతి రోజైన మంగళవారం తెనాలిలో జరగనుంది. డాక్టర్ యలవర్తి నాయుడమ్మ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాయంత్రం నాలుగు గంటలకు కొత్తపేటలోని తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో ఏర్పాటయ్యే ప్రత్యేక సభకు ఫౌండేషన్ ఛైర్మన్ యడ్లపాటి రఘునాథ బాబు అధ్యక్షత వహిస్తారు. నైవేలీలోని ఎన్ఎల్‌సీ ఇండియా లిమిటెడ్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ మోటుపల్లి ప్రసన్న కుమార్‌కు ఈ స్మారక అవార్డు–2024ను రాష్ట్ర ఆహార, పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చేతులమీదుగా బహూకరిస్తారు. చెన్నైలోని సీఎల్ఆర్ఐ చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ స్వర్ణ వి.కాంత్ విశిష్ట అతిథిగా హాజరవుతారు. నాయుడమ్మపై జరిపిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు అవార్డు ప్రదానోత్సవ సభలో నగదు బహుమతి, ప్రశంసాపత్రం అందజేస్తారు. గతంలో యలవర్తి నాయుడమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో 23 ఏళ్లపాటు ఏటా జాతీయ/అంతర్జాతీయస్థాయిలో ఖ్యాతివహించిన శాస్త్రవేత్తలకు నాయుడమ్మ అవార్డును ప్రదానం చేసిన ట్రస్ట్ వ్యవస్థాపకుడు పి.విష్ణుమూర్తి పేరిట సభావేదికకు నామకరణం చేశారు. ఫౌండేషన్ వైస్‌ఛైర్మన్ కొత్త సుబ్రహ్మణ్యం, ఇతర సభ్యులు పర్యవేక్షిస్తారు.

ప్రజలు నేత్రదానానికి ముందుకు రావాలి



అవగాహన కరపత్రాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

నెహ్రూనగర్: ప్రజలంతా అపోహలు వీడి నేత్ర దానానికి ముందుకు రావాలని గుంటూరు నెహ్రూ యువ కేంద్ర జిల్లా అధికారి దేవిరెడ్డి కిరణ్మయి అన్నారు. కేంద్ర ప్రభుత్వ నెహ్రూ యువ కేంద్ర అనుబంధ సంస్థ జన చైతన్య సమితి ఆధ్వర్యంలో నేత్ర దాన పక్షోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కిరణ్మయి మాట్లాడుతూ నేత్రదానం, అంధత్వంపై అవగాహన నిర్వహించడంతో పాటు కంటి సమస్యలు రాకుండా ప్రజలను చైతన్య పర్చటమే లక్ష్యంగా జన చైతన్య సమితి బందం ప్రజల్లో అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. గుంటూరు, పల్నాడు జిల్లాలో విస్తత స్థాయిలో నేత్రాలపై ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాయని జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి భాష్యం ఆంజనేయులు అన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రేమికుడు టీఎస్ వరప్రసాద్ మాట్లాడుతూ నేత్రాలను దానం చేయడం ద్వారా నల్లగుడ్డు అంధత్వంతో బాధపడుతున్న వారికి తిరిగి మరల కంటిచూపును ప్రసాదించవచ్చన్నారు. బుచ్చయ్యపాలెం మాజీ సర్పంచి పరుచూరి పూర్ణచంద్రరావు, జన చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్, బెన్నిబాబు పాల్గొన్నారు.

బుద్ధిజం విద్యార్థి మృతి దురదృష్టకరం



సంతాప సభలో ప్రసంగిస్తున్న వీసీ ఆచార్య గంగాధరరావు

ఏఎన్‌యూ: దుగ్గిరాల పరిసరాల్లో పాముకాటుకు గురై ఆచార్య నాగార్జున యూనివర్సిటీ బుద్ధిజం విద్యార్థి కొండన్న మృతి చెందటం దురదృష్టకరమని వీసీ ఆచార్య కె.గంగాధరరావు అన్నారు. పుట్టగొడుగుల కోసం వెళ్లి దుగ్గిరాల సమీపంలో శనివారం రాత్రి పాముకాటుకు గురై మరణించిన ఎంఏ బుద్ధిస్ట్ స్టడీస్ విద్యార్థికి సోమవారం యూనివర్సిటీ అధికారులు, సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు సంతాప సభ నిర్వహించారు. తొలుత కొండన్న చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ మయన్మార్ దేశం నుంచి బుద్ధిజం కోర్సు చదివేందుకు ఏఎన్‌యూకు వచ్చిన విద్యార్థి ఆకస్మిక మరణం వారి తల్లిదండ్రులతోపాటు యూనివర్సిటీకి, సమాజానికి తీరనిలోటన్నారు. విదేశీ విద్యార్థులకు యూనివర్సిటీలో ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తున్నప్పటికీ ఇలాంటి ఘటన జరగడం విచారకరమన్నారు. రెక్టార్ కె.రత్నాషీలామణి, రిజిస్ట్రార్ జి.సింహాచలం, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ స్వరూపరాణి, ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ సెల్ డైరెక్టర్ పి.పద్మావతి, దూరవిద్యాకేంద్రం డైరెక్టర్ డాక్టర్ వి.వెంకటేశ్వర్లు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ దివ్యతేజోమూర్తి, బుద్ధిజం విభాగాధిపతి ఉదయకుమార్, వికాస కార్యదర్శి కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

యువత ఆత్మహత్యలకు పాల్పడడం ఆందోళనకరం

గుంటూరు మెడికల్: యుక్త వయస్సు వారే ఎక్కువ శాతం ఆత్మహత్యకు పాల్పడుతున్నారని తులసి మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ అధినేత, ఎనస్థీషియా స్పెషలిస్టు డాక్టర్ ఆళ్ల ప్రశాంతి అన్నారు. సోమవారం స్థానిక కొత్తపేట ఓల్డ్‌క్లబ్ రోడ్డులోని హాస్పిటల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. సెప్టెంబరు 10న ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా తమ ఆసుపత్రిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని డాక్టర్ ప్రశాంతి వెల్లడించారు.

కానిస్టేబుల్ సస్పెన్షన్

నగరంపాలెం: గుంటూరు పశ్చిమ సబ్ డివిజన్‌లోని పట్టాభిపురం పీఎస్‌లో విధులు నిర్వర్తించే కానిస్టేబుల్ హనుమంతరావును సస్పెండ్ చేస్తూ జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. కోర్టులో విధులు నిర్వర్తించే ఓ ఉద్యోగినికి అసభ్యకరమైన పోస్టులు పెడుతూ వేధిస్తున్నారనే ఫిర్యాదుపై విచారణ చేపట్టారు. ఆరోపణలు నిర్ధారణ కావడంతో కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేశారు. అయితే ఇద్దరి కానిస్టేబుళ్ల మధ్య తలెత్తిన వివాదాల దృష్ట్యా, కానిస్టేబుల్‌పై వేటుపడినట్లు సమాచారం.

ప్రకటన

నా క్లయింటు వెనిగళ్ళ కృష్ణప్రసాద్ S/o కోమలేశ్వరరావు, డోర్ నెం.11-31-50, చి.నం. 39ఎ, పార్క్ రోడ్, సామరంగ చౌక్ విజయవాడ వారి సంకాయిషీ పై యావన్మందికి తెలియజేయునదేమనగా ఈ క్రింది షెడ్యూల్ దాఖలా ఆస్తిని గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలం, తాడేపల్లి మున్సిపల్ ఏరియాలోని ఇ.యస్.ఐ హాస్పిటల్ దగ్గర, డోరు నెం.11-28 రు కాపురస్తుడు గరిక (లేటు) బాలాజీ గారి కుమారుడు గరిక గోపి (వయస్సు 38 సం।।రాలు) నుండి కొనుగోలు చేయుటకు సిద్ధపడి అడ్వాన్సు డబ్బుని చెల్లించివున్నారు. ఈ ఆస్తి కొనుగోలు గురించి ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు, క్లైములు, వారసత్వ వాటాలు, మార్టిగేజ్, బ్యాంకులోను, భాగ లబ్ధి తగాయిదాలు, ఇతరత్రా వివాదములు వున్నచో ఈ ప్రకటన వెలువడిన ఏడు రోజులలోపున ఈ క్రింద తెలియజేయబడిన అడ్రసుకు స్వయంగా గాని, రిజిస్టరు పోస్టు ద్వారా గాని తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. గడువు లోపల ఎటువంటి అభ్యంతరాలు రాని యెడల నా క్లయింటు ఈ క్రింది షెడ్యూల్ ఆస్తిని ఎటువంటి పేచీలు లేని ఆస్తిగా పరిగణించి కొనుగోలు చేయగలరు. గడువుదాటి వచ్చిన అభ్యంతరములు మా క్లయింట్‌ను ఏ విధంగానూ బైండ్ చేయజాలవని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూల్: గుంటూరు డి. మంగళగిరి సబ్.డి యిలాకా తాడేపల్లి మండలం, ఉండవల్లి గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన ఉండవల్లి గ్రామం తాలూకు సర్వే నం.167/3 రు య.7.12 సెంట్లున్నూ, సర్వే నెం.168/3 రు య.4.43 సెంట్లున్నూ వెరశి య.11.55 సెంట్లు మింజుమలె య.2.87 సెంట్లులో ఉండవల్లి గ్రామ పంచాయితీ 3వ బ్లాకు, డోర్ నెం. 3-353/2 రు సమీపమున వున్న కల్గిన ప్లాటు నెం 11 రు దాఖలా చ.గ. 374 లలో ఉత్తరం వైపు చ.గ. 187లు ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు. తూర్పు: ప్లాటు నెం.12రు దాఖలా శీలం జయరామిరెడ్డి గారి యింటి ప్రహరి గోడ హద్దు, ఆ 21-9లు, దక్షిణం: గరిక కోటేశ్వరరావు గారికి విక్రయించిన ఈ ప్లాటు నెం.11 రు లోని స్థలం హద్దు ఆ 77.6లు, పడమర: ఆ 33 లు వెడల్పు గల రోడ్డు హద్దు ఆ 21-9లు, ఉత్తరం: మోదుగుల గోపిరెడ్డి గారి భూమి హద్దు ఆ 77-6లు. ఈ హద్దుల మధ్య చ.గ. 187 లు లేక చ.మీ 156.35 ల స్థలము.

SYED ZIAUDDIN, M.A., M.A.P.M. & I.R., LL.M., Advocate & Notary, F-116, A Block, J.P. Apartments, Old R.R. Petal Vijayawada-1. Cell: 8328351555

ప్రకటన

నా క్లయింటు వెనిగళ్ళ కృష్ణప్రసాద్ S/o కోమలేశ్వరరావు, డోర్ నెం.11-31-50, చి.నం.39ఎ, పార్క్ రోడ్, సామరంగ చౌక్ విజయవాడ వారి సంకాయిషీ పై యావన్మందికి తెలియజేయునదేమనగా ఈ క్రింది షెడ్యూల్ దాఖలా ఆస్తిని గుంటూరు జిల్లా, తాడికొండ మండలం, తాడికొండ గ్రామం డోర్ నెం.12-103 కాపురస్తుడు గరిక నాగయ్య గారి కుమార్డు గరిక కోటేశ్వరరావు గారి నుండి కొనుగోలు చేయుటకు సిద్ధపడి అడ్వాన్సు డబ్బుని చెల్లించివున్నారు. ఈ ఆస్తి కొనుగోలు గురించి ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు, క్లైములు, వారసత్వ వాటాలు, మార్టిగేజ్, బ్యాంకులోను, భాగ లబ్ధి తగాయిదాలు, ఇతరత్రా వివాదములు వున్నచో ఈ ప్రకటన వెలువడిన ఏడు రోజులలోపున ఈ క్రింద తెలియజేయబడిన అడ్రసుకు స్వయంగా గాని, రిజిస్టరు పోస్టు ద్వారా గాని తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. గడువు లోపల ఎటువంటి అభ్యంతరాలు రాని యెడల నా క్లయింటు ఈ క్రింది షెడ్యూల్ ఆస్తిని ఎటువంటి పేచీలు లేని ఆస్తిగా పరిగణించి కొనుగోలు చేయగలరు. గడువుదాటి వచ్చిన అభ్యంతరములు మా క్లయింట్‌ను ఏ విధంగానూ బైండ్ చేయజాలవని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూల్: తాడేపల్లి మండలం, ఉండవల్లి గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన ఉండవల్లి గ్రామ తాలుకు సర్వే నెం.167/3 రు య.7-12 సెంట్లున్నూ, సర్వే నెం: 168/3 రు య.4.43 సెంట్లున్నూ వెరశి య.11.55 సెంట్లు మింజుమలె య.2.87 సెంట్లులో ఉండవల్లి గ్రామ పంచాయితి 3వ బ్లాకు డోర్ నెం. 3-353/2 రు సమీపమున ప్లాటు నెం.11 రు దాఖలా చ.గ. 374లు లో దక్షిణం వైపు చ.గ. 187లు ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు. తూర్పు: ప్లాటు నెం.12 రు దాఖలా శీలం జయరామిరెడ్డి గారి యింటి ప్రహరి గోడ హద్దు, ఆ 21-9లు, దక్షిణం: రాసుకొల్లు దుర్గావతి గారి ప్లాటు నెం.10 రు ఆస్తి హద్దు ఆ 77-6, పడమర: ఆ 33 లు వెడల్పు గల రోడ్డు హద్దు ఆ 21-9లు, ఉత్తరం: గరిక గోపి గారి ప్లాటు నెం.11 రు లోని స్థలం హద్దు. ఈ హద్దుల మధ్య చ.గ. 187 లు లేక చ.మీ 156.35 ల స్థలము.

SYED ZIAUDDIN, M.A., M.A.P.M. & I.R., LL.M., Advocate & Notary, F-116, A Block, J.P. Apartments, Old R.R. Petal Vijayawada-1. Cell: 8328351555